అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి - కడప

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సభాభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పారదర్శకంగా పరిష్కార నివేదికను అందివ్వాలని ఆదేశించారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. మైలవరం మండలం నవాబ్ పేటకు చెందిన వెన్నపూస శివశంకర్‌రెడ్డి స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీ వారు తన వ్యవసాయ పొలాల్లోకి వెళ్లేందుకు దారిలేకుండా చేశారని తమకు న్యాయం చేయాలని అర్జీ పత్రాన్ని అందజేశారు.

సిపిడబ్ల్యూస్కీముల టెండర్లలో గోల్‌మాల్!

- రూ.17.90 కోట్ల టెండర్లలో ఇష్టారాజ్యం
- ఎఎస్‌డి చెల్లింపుల్లో కీలక అధికారి చేతివాటం
- ఎల్ఆర్‌పల్లి స్కీమ్ అగ్రిమెంట్‌పై ఒత్తిళ్లు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో సమగ్ర రక్షిత మంచినీటి పథకం (సిపిడబ్ల్యూ స్కీం) టెండర్లలో గోల్‌మాల్ వ్యవహారం నడుస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ 11న జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ యంత్రాంగం రూ.17.90 కోట్లతో కూడిన 13 స్కీములకు టెండర్లు పిలిచింది. స్కీముల టెండర్లను దక్కించుకోవాలనే ఉద్దేశంతో గుత్తేదారులు ఎక్కువ లెస్ వేస్తున్నారనే ఉద్దేశంతో 15 శాతం చొప్పున అడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్ చెల్లింపు నిబంధన అమలు చేయడంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఉన్నతాధికారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలకు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి. కొత్త మాధవరం, మాధవరం-1, లక్కిరెడ్డిపల్లి సిపిడబ్ల్యూ స్కీమ్‌లకు టెండర్లు ఓపెన్ చేయడంలో గందరగోళం నెలకొంది. తాజాగా ఓపెన్ చేసిన లక్కిరెడ్డిపల్లి స్కీమును దక్కించుకున్న గుత్తేదారుకు అగ్రిమెంట్ చేయడంపై రాజకీయ ఒత్తిళ్లు నెలకొనడంతో ఆర్‌డబ్ల్యూఎస్ మీనమేషాలు లెక్కిస్తోంది.

జిల్లాలోని సిపిడబ్ల్యూ స్కీముల టెండర్ల వ్యవహారం క్లైమాక్స్‌కు చేరుకుంది. జిల్లాలోని కమలాపురం, యోగివేమన, బి.మఠం, మైదుకూరు, మాధవరం-1, కె.మాధవరం, పులివెందుల, పులివెందుల అప్‌ల్యాండ్ ఏరియా, వేంపల్లి, కె.యర్రగుడి, మైలవరం, ముద్దనూరు, కొండాపురంలో సిపిడబ్ల్యూ స్కీములు ఉన్నాయి. ఈఏడాది ఏప్రిల్ 11న టెండర్లు రూ.17.90 కోట్లతో సిపిడబ్ల్యూ స్కీములకు టెండర్లు పిలిచింది. ఈ ఏడాది ఏప్రిల్ 26 నుంచి టెండర్లు ఓపెన్ చేస్తూ వస్తోంది. జిల్లాలోని 35 మండలాల పరిధిలో 553 పంచాయతీల పరిధిలోని 13.51 లక్షల మందికి శుద్ధజలాన్ని అందించాల్సి ఉంది. ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ యంత్రాంగం టెండర్లు పిలిచి, టెండర్లు దక్కించుకున్న గుత్తేదారుల జాబితాను జిల్లా పరిషత్ సిఇఒకు అందజేయాల్సి ఉంది.

ఎఎస్‌డి వసూలులో చేతివాటం

సిపిడబ్ల్యూ స్కీముల నిర్వహణకు గుత్తేదారులు పోటీలు పడి ఎక్కువ లెస్ వేస్తున్నారనే ఉద్దేశంతో అడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్ చేయాలనే నిబంధన విధించింది. ఎఎస్‌డి నిబంధన కారణంగా మాధవరం-1, కొత్తమాధవరం స్కీములకు 53 శాతం లెస్ వేసిన ఓ గుత్తేదారు రూ.18 లక్షలు చెల్లించాల్సి రావడంతో ముందుకురాని పరిస్థితి తెలిసిందే. మాధవరం-1, కొత్త మాధవరం స్కీములకు మరోసారి టెండరు పిలిచింది. తాజాగా ఓపెన్ చేసిన లక్కిరెడ్డిపల్లి సిపిడబ్ల్యూ స్కీమ్ టెండర్‌కు 15 శాతం ఎఎస్‌డి, 1.5 శాతం ఇఎండి, ఐదు శాతం సెక్యూరిటీ డిపాజిట్ కలిపి రూ.20.50 లక్షల చెల్లింపు చేయాల్సి ఉంది. ఆర్‌డబ్ల్యూఎస్‌కు కీలక ఉన్నతాధికారి కాంట్రాక్టర్‌తో కుమ్మక్కు కావడం ద్వారానే రూ.తొమ్మిది లక్షలు మాత్రమే ఎఎస్‌డి వసూలు చేశారనే గుసగుసలు వినిపిస్తోంది. మాధవరం-1, కొత్త మాధవరం స్కీములకు వేర్వేరుగా ఎఎస్‌డి వసూలు చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది.

ఎల్ఆర్‌పల్లి స్కీమ్ అగ్రిమెంట్‌పై ఒత్తిళ్లు

లక్కిరెడ్డిపల్లి సిపిడబ్ల్యూ స్కీమ్ అగ్రిమెంట్‌పై రాజకీయ ఒత్తిళ్లు నెలకొన్నట్లు తెలుస్తోంది. రైల్వేకోడూరు ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్ 29 శాతం లెస్‌తో ఎల్ఆర్‌పల్లి సిపిడబ్ల్యూ స్కీమును దక్కించుకున్నట్లు సమాచారం. ఎల్ఆర్‌పల్లి స్కీమ్ అగ్రిమెంట్ చేయడానికి ఆర్‌డబ్ల్యూఎస్‌కు చెందిన కీలక అధికారి అన్నమయ్య జిల్లాకు చెందిన రాజకీయ నాయకుని సంప్రదించి రావాలని సూచించినట్లు సమాచారం. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్ ససేమిరా అనడంతో కాంట్రాక్టు అగ్రిమెంట్ కుదుర్చుకోవడంపై మీనమేషాలు లెక్కిస్తున్నట్లు తెలుస్తోంది.

పారదర్శకతకు పెద్దపీట వేశాం

ఆర్‌డబ్ల్యూఎస్ టెండర్ల ఓపెనింగ్ వ్యవహారంలో పారదర్శకతకు పెద్దపీట వేశాం. ప్రభుత్వ గైడ్‌లెన్స్, జిఒల ప్రకారమే ఎఎస్‌డి, ఇఎండి, సెక్యూరిటీ డిపాజిట్లను వసూలు చేశాం.

- ఏడుకొండలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ, కడప

పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

- మున్సిపల్ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు రెండు నెలలు పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణం చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) నగర అధ్యక్షులు సుంకర రవి కోరారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ చాలీచాలి వేతనాలతో ఉద్యోగాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెండింగ్‌లో పెట్టడం అన్యాయమని చెప్పారు. తక్షణం విడుదల చేయాలని పేర్కొన్నారు. జూన్‌లో పిల్లల్ని పాఠశాల, కళాశాలల్లో చేర్పించడానికి డబ్బులు చాలా అవసరమని తెలిపారు. నగరపాలక సంస్థ వేతనాలు ఇవ్వకపోతే బయట వ్యక్తుల దగ్గర వడ్డీలకు తెచ్చుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులకు 010 పద్దుల్లో వేతనాలు ఇవ్వాలని, పారిశుద్ధ కార్మికుల పిల్లలకి రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌లో భాగంగా 50 శాతం ఫీజు రాయితీతో ప్రయివేట్ విద్యారంగంలో అడ్మిషన్ కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో తండాల మస్తాన్, ఆర్. శీను, బాలు, కార్మికులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ నాయకులు

పిల్లల ఆరోగ్య విషయాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి : జడ్జి

విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జడ్జి

ప్రజాశక్తి - కడప

పిల్లల విద్య, ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడూ జాగ్రత్తలు వహించాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కడప నగరంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహాలను జడ్జి సందర్శించారు. పరిసరాలను, జీవన పరిస్థితులు, భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రత ఆహారం, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్య విలువైందని క్రమశిక్షణతో అభ్యసించాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వేసవిలో పిల్లల విద్యా, ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అధికారులను ఆదేశించారు. పిల్లలకు అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024 వివరించారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 మొదలు అంశాలపై అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహం సూపర్డెంట్ వీరయ్య, వైద్యాధికారిణి లక్ష్మి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

జెవివి సభ్యత్వ ప్రచారానికి శ్రీకారం

ప్రజాశక్తి- కడప అర్బన్

జన విజ్ఞాన వేదిక సభ్యత్వ ప్రచారానికి జిల్లాస్థాయిలో శ్రీకారం చుట్టినట్లు జెవివి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమీర్‌బాషా, బాల బయన్న పేర్కొన్నారు. సోమవారం జెవివి సభ్యత్వ ప్రచార ప్రారంభ సమావేశం సందర్భంగా ద్వారక నగర్‌లోని జెవివి కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి జులై 15 వరకు జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. సభ్యత్వ పుస్తకాలు నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశామని చెప్పారు. వీటి ద్వారా గ్రామస్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు. జన విజ్ఞాన వేదిక ప్రజలలో శాస్త్ర దృక్పథాన్ని, తర్కబద్ధమైన ఆలోచనను ప్రోత్సహించే ప్రజా శాస్త్ర సంస్థ అన్నారు. మూఢనమ్మకాలు, అజ్ఞానాన్ని నిర్మూలించేందుకు బహుళ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో ప్రతి విజ్ఞాన ప్రియుడి పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వీలైనంత ఎక్కువమంది సభ్యులను నమోదు చేసి శాస్త్రీయ చైతన్యాన్ని మరింత విస్తృత పరచాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు శివరాం, సభ్యులు సునీత, నరసింహారెడ్డి, ప్రకాష్, దస్తగిరి రెడ్డి, గౌరీ శంకర్, గోవిందు పాల్గొన్నారు. వివరాలకు 9441131456, 9959098874 నంబర్లు సంప్రదించాలని కోరారు.

మీడియాతో మాట్లాడుతున్న అంజాద్‌బాషా

అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు

ప్రజాశక్తి - కడప

వెన్నుపోటు, మోసాలకు, అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు నాయుడు అని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా అన్నారు. సోమవారం తన నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 4న నిర్వహించే 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదన్నారు. అందుకే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కడపలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ ఉంటుందన్నారు. నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, క్యాడర్ పెద్ద ఎత్తున తరలిరావాలి అని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలను నెరవేర్చక పోగా, ఉన్న పథకాలకు తూట్లు పొడుస్తున్నారు విమర్శించారు. ఇంటి వద్దనే రేషన్ ప్రజలకు అందిస్తుంటే చూడలేక పోయారు అన్నారు. వృద్ధులు, వికలాంగులు రేషన్ దుకాణాలకు వెళ్లలేక అవస్థలు పడుతున్నారు అన్నారు. విలేకరుల సమావేశంలో యానాదయ్య, షఫీ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి ధర్నాల డ్రామా జగన్ ముఠా చేస్తుందని టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి అన్నారు. సోమవారం దేవగుడిలో విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో తొలి ఏడాదిలోనే 10 శాతం హామీలు కూడా అమలు చేయలేదన్నారు. ఐదు సంవత్సరాలలో 85 శాతం హామీలు ఎగనామం పెట్టిందని పేర్కొన్నారు. శివకుమార్ స్థాపించిన వైసిపిని దౌర్జన్యంగా లాక్కొని వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా అని ప్రశ్నించారు. ఆస్తి కోసం తల్లిని, చెల్లిని గెంటివేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడన్నారు.

కర్నూలుపై నెల్లూరు జట్టు విజయం

తలపడుతున్న నెల్లూరు, కర్నూలు జట్లు

ప్రజాశక్తి - కడప

కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ సౌత్ జోన్ అండర్ -23 వన్డే క్రికెట్ టోర్నీలో భాగంగా సోమవారం వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహించిన మ్యాచ్‌లో కర్నూలు జట్టుపై 225 పరుగుల తేడాతో నెల్లూరు ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు 49.4 ఓవర్లలో 387 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులోని కె. నిఖిలేశ్వర్ రెడ్డి 83, జి. మన్విత్‌రెడ్డి 67, సోహన్ వర్మ 62 పరుగులు చేశారు. కర్నూలు జట్టులోని పి. కనీష్ అద్భుతంగా బౌలింగ్ చేసి 5 వికెట్లు తీసుకున్నాడు. పి. సాబ్జాన్‌బాష 3 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం 388 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు జట్టు 36.3 ఓవర్లలో 162 పరుగులకు ఆలౌట్ అయి ఓటమి చెందింది. ఆ జట్టులోని పి. కనిష్ 60, పి. సాబ్జాన్ బాష 41 పరుగులు చేశారు. నెల్లూరు జట్టులోని ఎన్. భార్గవ్ అద్భుతంగా బౌలింగ్ బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. ఎస్ అఖిల్ సాలుంకే 2, సయ్యద్ అతిక్ సల్మాన్ 2 వికెట్లు తీసుకున్నారు.

కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో జరిగిన వేరొక మ్యాచ్ లో కడప జట్టుపై చిత్తూరు జట్టు నాలుగు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు 50.0 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 261 పరుగులు చేసింది. ఆ జట్టులోని ఏ. శివకేశవ రాయల్ 63, సి. విజయ్ రామిరెడ్డి 35 పరుగులు చేశారు. చిత్తూరు జట్టులోని మహమ్మద్ 4, పి. అచ్యుతానంద 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం 262 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు 49.3 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసి 4 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఆ జట్టులోని లోహిత్ 84, నికిత్ గౌడ్ 54 పరుగులు చేశారు. కడప జట్టులోని ఏ. నాగ కుళ్లాయప్ప 3, షేక్ ఆదిల్ హుస్సేన్ 2 వికెట్లు తీసుకున్నారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు సమస్యను విన్నవిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలలో పాఠశాలు ప్రారంభించక ముందే విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి కోరారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతికి వినతిపత్రం అందజశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 50 రోజులు వేసవి సెలవులు ఇచ్చిందని తెలిపారు. ఈనెల 12న పాఠశాలలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. సెలవులు కారణంగా విద్యాసంస్థలలో ఉన్నటువంటి తరగతి గదిలలో దుమ్ము, ధూళి చీడపురుగులు, వర్షానికి విషపురుగులు చేరి ఉంటాయని పేర్కొన్నారు. గదులలో బెంచీలల్లో మట్టి, బూజు ఉంటుందని తెలిపారు. విద్యా సంస్థలలో సరైన సదుపాయాలు లేక గతంలోనే విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారని చెప్పారు. ఇప్పటికైనా విద్యార్థులకు సరిపడ తరగతి గదులు, ఉన్నత విద్యను, పాఠ్యపుస్తకాలను, క్రమశిక్షణ, ప్లేగ్రౌండ్, వాష్‌రూమ్స్ వంటివి జాగ్రత్తగా తీసుకుని విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలని కోరారు. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించ లేని సమయంలో ఉద్యమించడానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు ఉదయ్, అఖిలేష్ పాల్గొన్నారు.

ఈద్గాలలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ముస్లిం సోదరులు పవిత్ర బక్రీద్ పండుగను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఈద్గాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని టిడిపి నగర మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఖాజా, నగర ఉపాధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్ కోరారు. సోమవారం కార్పొరేషన్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని వివిధ ఈద్గాహ్‌లలో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కడప ఎమ్మెల్యే మాధవి కార్పొరేషన్ అధికారులను తగిన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిశామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జి జాకీర్, ఆఫ్జల్ జావీద్ పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనే లక్ష్యం

- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు

ప్రజాశక్తి - కడప

క్షయ నిర్మూలనే లక్ష్యం అని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. జిల్లాలో ముమ్మరంగా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, క్షయ నిర్మూలనకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టిబి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటెన్సిఫైడ్ టిబి ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న షుగర్ వ్యాధిగ్రస్తులు, ఆల్కహాల్, పొగ తాగువారు, పొగాకు ఉత్పత్తులు వాడేవారు, 60 సంవత్సరాలు వయసు పైబడిన వారందరూ, బాడీ మాస్ ఇండెక్స్ 18.5 కంటే తక్కువ ఉండేవాళ్లు, ఐదేళ్లల్లో టీబీ వచ్చిన వారు, మూడేళ్లలో టీబి వచ్చిన వారి కుటుంబాల్లో ఉన్న వ్యక్తులు అందరికీ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని సూచించారు. క్షయ అంటువ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించడం, తగు జాగ్రత్తలు సూచించడం, వ్యాధి సోకిన వారిని గుర్తించి మెరుగైన చికిత్స అందించేందుకు టిబి ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. క్షయ వ్యాధికి సంబంధించిన అన్ని చికిత్సలను అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందిస్తున్న విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవిబాబు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎన్‌టిఇపి సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - కడప : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని యోగా శిక్షకులు పేర్కొన్నారు. సోమవారం యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర - 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో వివిధ మండలాలు గ్రామాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన కల్పించారు. యోగాసనాలు వేయటం వల్ల కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. యోగాతో శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక వికాసం వెల్లివిరుస్తుందని చెప్పారు. ఎన్నో జబ్బులు తగ్గుతాయని నిరంతరం వ్యాయామం చేయడం చాలా మంచిదని యోగా శిక్షకులు పేర్కొన్నారు. వివిధ మండలాల్లోని పాఠశాల విద్యార్థులకు యోగా పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆరుబయట ప్రాంగణాల్లో సూర్య నమస్కారాలు యోగా ఆసనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, యోగా శిక్షకులు, ప్రజలు పాల్గొన్నారు.

విలేకర్లతో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

నిరుద్యోగ భృతి ప్రస్తావన ఏదీ?: డివైఎఫ్ఐ

ప్రజాశక్తి- కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా నిరుద్యోగ భృతి పైన మహానాడులో ప్రస్తావన లేదని, అమలుకు ఎప్పుడూ చర్యలు తీసుకుంటారో తెలపాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియంచిన్ని, వీరణాల శివ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నా ఇంత వరకు హామీ అమలుకు నోచుకోలేదన్నారు. కడపలో జరిగిన మహానాడులో అయిన నిరుద్యోగ భృతిపై ప్రస్తావిస్తారని నిరుద్యోగ యువత ఆశగా ఎదురు చూసారని, వారందరికీ నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా నిరుద్యోగ భృతి అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బా నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె. ఆదిల్ పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం : ఎస్పి

ప్రజాశక్తి కడప అర్బన్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని ఎస్‌పి ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలు మూలల నుంచి విచ్చేసిన ప్రజలతో ఎస్‌పి ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి కె. ప్రకాష్ బాబు, డిటిసి డిఎస్‌పి అబ్దుల్ కరీం, మహిళా డిఎస్‌పిలు బాలస్వామి రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఏజీఎం, డీన్

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో 'నారాయణ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

జెఇఇ అడ్వాన్స్‌డ్ -2025 ఫలితాలలో అల్ ఇండియా కేటగిరీలో కడప నారాయణ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ చూపాలని జిజిఎం రామ మోహన్‌రెడ్డి, డీన్ చంద్ర కిషోర్‌రెడ్డి, సుబ్బారావు తెలిపారు. సోమవారం నారాయణ జూనియర్ కళాశాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. సాత్విక-892, ఐశ్వర్యారాజ్-1133, రామ్ శరన్ -1449,రోహిత్ రెడ్డి -1646, ధనుష్ -1733, ధీరజ్ కుమార్ -1962,నితిన్ రెడ్డి -2627,అబ్దుల్ హాసీమ్ -3199,ప్రణతి -4323,జగత్ స్మరన్ రెడ్డి -5704,ధనుష్ -3523, శ్రావణ్ క్రిష్ణ 14701,ఉమర్-17356,దీపక్-24658, మొహ్మద్ హాసన్-19400 టాప్ ర్యాంక్స్ సాధించారని వారు తెలిపారు. ఘన విజయం సాధించిన విద్యార్థులను ఎజిఎం చెన్నకృష్ణారెడ్డి, ప్రతాప్ రెడ్డి, కేశవరెడ్డి, ప్రిన్సిపల్ మురళి మోహన్, వెంకటస్వామి, సుధాకరరెడ్డి, సౌజన్య అభినందించారు.

చెన్నూరు : జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో ఆల్ ఇండియా స్థాయిలో చెన్నూరు మండలం కొక్కరాయపల్లి గ్రామానికి చెందిన మధు రెడ్డి 303 ర్యాంకుతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు, ఈ సందర్భంగా తల్లిదండ్రులు మధు వేణు గోపాల్ రెడ్డి ప్రశాంతి ఆనందం వ్యక్తం చేశారు. ఇంటర్‌లోనూ 991 మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న అయుబ్ ఖాన్

ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

2022-23 ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ఇన్‌ఛార్జి ఎండి అయూబ్‌ఖాన్ కోరారు. సోమవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో రావలసిన ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, దీని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రయివేట్ పాఠశాలల్లో విధిగా ఫీజుల నిర్ణయ పట్టిక ఏర్పాటు చేయా లని సూచించారు. పట్టణంలో అనుమతులు లేని పాఠశాలలు, కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాడు-నేడు పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని సత్వరం పూర్తి చేయాలన్నారు. జూన్ 8న ఆదివారం ఉదయం 7 గంటలకు 'విద్యార్థులను బడిలో చేర్పిద్దాం' అనే కార్యక్రమాన్ని తమ సంస్థ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ఎంపిజె పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, పట్టణ కార్యదర్శి రఫీ, జిల్లా నాయకులు ముత్యార్, సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన పరిపూర్ణ

ప్రజాశక్తి - ముద్దనూరు

మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపిడిఒ పరిపూర్ణ పేర్కొన్నారు. ముద్దనూరు ఎంపిడిఒగా సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పరిపూర్ణ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ప్రజలు సహక రించాలని కోరారు. గతంలో ఉన్న ఎంపిడిఒ ముకుం దరెడ్డి శనివారం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన విషయం తెలిసిందే.

సింహాద్రిపురం విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - సింహాద్రిపురం

సాయి అన్వేష్‌రెడ్డి

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో సింహాద్రిపురం విద్యార్థి ప్రతిభ చూపారు. సింహాద్రిపురానికి చెందిన శివన్నారాయణ రెడ్డి, మాధవి కుమారుడు సాయి అన్వేష్‌రెడ్డి అనే విద్యార్థి ఆల్ ఇండియా స్థాయిలో 100వ ర్యాంకు సాధించారు. మొదటి నుంచి చదువులో మంచి ప్రతిభ చూపడంతో రాజస్థాన్‌లో ఇంటర్ పూర్తి చేశారు. అన్వేష్‌రెడ్డి మంచిర్యాంకు సాధించడం పట్ల బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

'సూపర్ సిక్స్' అంటూ మోసం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

సూపర్ సిక్స్ పథకాలని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి విమర్శించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. సీఎం చంద్రబాబు చేసిన మోసాలు, అరాచకాలు, అన్యాయాలకుపై ప్రశ్నిస్తూ వైసిపి బుధవారం వెన్నుపోటు దినం పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు. ముద్దనూరు, కొండాపురం, ఎర్రగుంట్ల వైసిపి మండల ఇన్‌ఛార్జిలు శ్రీధర్‌రెడ్డి, నవజ్యోతిరెడ్డి, జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య, పట్టణ అధ్యక్షుడు జయ రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్ ఎరికలరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, నాయకులు మాడిశెట్టి శివ, రామలింగారెడ్డి, ఓబుల్‌రెడ్డి, షాహిద్, సాంబశివారెడ్డి, రాజా పాల్గొన్నారు.

లింగాల : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి చేసిందేమీలేదని, సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని వైసిపి మండల కన్వీనర్ బాబురెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సోమవారం ఆయన బుధవారం నిర్వహిస్తున్న వెన్నుపోటు దినోత్సవం పోస్టర్లను గ్రామ, మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించే ర్యాలీలో వైసిపి కార్యకర్తలు, నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యాలయంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వేముల : ప్రజలకు సేవ చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు అందరం కృషి చేయాలని వైసిపి మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ ప్రజల వెన్నుపోటును నిరసిస్తూ బుధవారం పులివెందులలో వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆ మేరకు సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. వెన్నుపోటు దినం పోస్టర్‌ను జడ్‌పిటిసి కోకటం వెంకట బయపురెడ్డి, మండల నాయకుడు హేమాద్రిరెడ్డి, చల్లా వెంకట నారాయణ, కో-ఆప్షన్ మెంబర్ మండి మాపీరా, వైసిపి విభిన్నప్రతిభావంతుల అధ్యక్షుడు చాగలేటి భాస్కర, పార్టీ మండల ఉపాధ్యక్షులు నారుబోయిన గంగాధర, శివశంకర్ రెడ్డి, సర్పంచ్ నాగప్ప, నాయకులు చలపతి, సూర్యుడు, మదర్ షావలి, ఆంజనేయులు, సర్పంచ్ నారాయణస్వామి, కొవ్వూరు గంగాధర, వేమ నారాయణరెడ్డి, రమేష్ రెడ్డి, శివారెడ్డి, అన్నా రెడ్డి గంగిరెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వేంపల్లె : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చేంత వరకు పోరాటం చేస్తామని వైసిపి మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మునీర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో పులివెందులలో ఈనెల 4న చేపట్టే వెన్నుపోటు దినం పోస్టర్లును అవిష్కరించారు. కార్యక్రమంలో షాదిఖానా కమిటీ మాజీ చైర్మన్ బిఎస్ షేక్షావలి, జిల్లా కార్యవర్గ సభ్యులు కటిక చంద్రశేఖర్, మాజీ డైరెక్టర్ సల్మా, ఎంపిటిసిలు బ్రహ్మయ్య, హబీవుల్లా, భారతి, మణి గోపాల్‌రెడ్డి, సర్పంచ్ మునేష్, నాయకులు రామచంద్రారెడ్డి, రవి, బండల షకూర్, రమేష్ బాబు, జయ రాములు, ఆదినారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, ఉమర్, రాహుల్, కమతం రాజా, ముత్యాల ఆంజనేయులు, గణేష్, షామీర్, మరక ఆంజనేయులు పాల్గొన్నారు.

డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

సింహాద్రిపురం : రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ నాయినాథ్‌రెడ్డి హెచ్చరించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కార్డుదారులకు బియ్యం, ఇతర నిత్యవసర సరుకుల పంపిణీని సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ నూతన నిబంధనల ప్రకారం రేషన్ డీలర్లు కచ్చితంగా సమయపాలన పాటించాలన్నారు. ప్రతి కార్డుదారునికి బియ్యం, చక్కెర ఇతర వస్తువులను పంపిణీ చేయాలన్నారు. తూకాల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో డిటి శ్రీ హరిబాబు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో జరిమానా

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనం నడిపిన వ్యక్తికి రూ.5వేల నగదు జరిమానా విధించారు. లేని పక్షంలో పది రోజులపాటు జైలుశిక్ష ఖరారైందని మైదుకూరు రూరల్ పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. మైదుకూరు మండలం విశ్వనాథాపురం గ్రామానికి చెందిన సిరివెళ్ల చెండ్రాయుడు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా తనిఖీల్లో గుర్తించామన్నారు. అతనిపై మోటర్ వెహికల్ యాక్ట్ కేసు నమోదు చేశామన్నారు. నిందితుడికి సోమవారం మైదుకూరు సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ రూ.5వేలు జరిమానా విధించిందన్నారు. మద్యం సేవించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి శిక్షపడేలా చేసిన రూరల్ సిబ్బందిని మైదుకూరు డిఎస్‌పి రాజేంద్రప్రసాద్, పోలీస్ సిబ్బంది అభినందించారు.

ఆర్‌టిపిపి పైప్‌లైన్‌కు పెరిగిన లీకేజీలు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారి పొడవునా పలు ప్రాంతాల్లో ఆర్‌టిపిపి పైప్‌లైన్‌కు అధికంగా లీకేజీలు ఏర్పడ్డాయి. నీరు వృథాగా పోవడమే కాకుండా ఆ ప్రాంతాల్లో అపరిశుభ్రత చోటు చేసుకుంటుంది. పల్లవోలులో సచివాలయ సమీపంలో లీకేజీ ఏర్పడింది. ప్రస్తుతం నీరు అధికంగా బయటకు వస్తూ లోతట్టు ప్రాంతాల్లో నిలుస్తోంది. వృద్ధాశ్రమం వద్ద కూడా నీరు వృథాగా పోతోంది. ఈ ప్రాంతంలో భూమి కుంగి నీటి తొట్టి లోనికి కుంగిపోతోంది. బిమఠం బ్రహ్మసాగర్ నుండి ఆర్‌టిపిపికి నీటి అవసరాల కోసం పైపులైను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పల్లవోలులో నీటిని డ్రెయినేజీ కాలువకు అనుసంధానం చేయడంతో సమస్య కాస్త తగ్గుముఖం పట్టింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీలకు మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో కాశీనాయన వృధాశ్రమం వద్ద ప్రారంభంలో చిన్నపాటి లీకేజీ ఏర్పడి తర్వాత అధికంగా నీరు వచ్చేది.

పల్లవోలులో పైప్‌లైన్ లీకేజీతో ఏర్పడిన గుంత

కాబట్టి గతంలో జరిగిన సంఘటన దృష్టిలో ఉంచుకొని లీకేజీలకు త్వరగా మరమ్మతులు చేపడితే ఉపయోగకరంగా ఉంటుంది.

పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఉద్రిక్తత

ప్రహరీ నిర్మించే విషయంలో సిఎం సురేష్‌నాయుడు, పోట్లదుర్తి ప్రజల మధ్య భేదాభిప్రాయాలు - భారీగా పోలీసుల మోహరింపు

నిర్మాణ పనులు ఆపాలంటూ బైఠాయించిన గ్రామస్తులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని పొట్లదుర్తి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద సోమవారం ఉద్రిక్తత నెలకొంది. టిడిపి రాష్ట్ర కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఆలయానికి ప్రహరీ నిర్మాణానికి పనులు మొదలెట్టారు. ఆలయానికి ఉన్న మూడు ఎకరాల 9 సెంట్లు భూమికి ప్రహరీ నిర్మించాలని స్థానికులు కోరారు. ఒకటిన్నర ఎకరాలో ప్రహరీ నిర్మించేందుకు తాము ఒప్పుకోబోమని గ్రామస్తులు పనులను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో ఆలయం వద్దకు ఇరువర్గాల వారు వచ్చి చేరడంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసు అధికారులు ముందస్తు జాగ్రత్తగా పెద్ద ఎత్తున బలగాలను మోహరించారు. ఈ సందర్భంగా సీఎం సురేష్ నాయుడు మాట్లాడుతూ ఆలయానికి చెందిన ఎకరా భూమి ఖాళీగా ఉందని, ఎవరు అపరిశుభ్రం చేయకుండా ప్రహరీ నిర్మించ దలచుకున్నామన్నారు. ఎంపీ గ్రాంట్ ద్వారా ఈ పనులు చేయనున్నట్లు తెలిపారు. పనులు జరగకుండా రెండుసార్లు కోర్టులో పిటిషన్ వేశారని, అవి కొట్టేయడంతో పనులు ప్రారంభిస్తున్నామన్నారు. ప్రహరీ పునర్నిర్మాణం చేయాలని కోర్టు కూడా ఆదేశించిందన్నారు. ఇందులో తమకు ఎలాంటి స్వార్థం లేదని ఆయన పేర్కొన్నారు. కొందరు గ్రామస్తులు మాట్లాడుతూ ఎకరా భూమిలో ప్రహరీ నిర్మిస్తే మిగతా భూమి కబ్జాకు గురవుతుందని చెబుతున్నారు. స్థానికంగా భూములకు విలువ పెరగనివ్వకుండా స్థానిక నాయకులు అడ్డుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు.

ప్రజల్ని మోసగించిన కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం అధికారం కోసం మోసం చేసిందని వైసిపి ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. అనేక సంక్షేమ పథకాలు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా మోసం చేస్తోందని సోమవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కూటమి అధికారంలోకి రావడానికి 147 హామీలు, సూపర్-6 పథకాలను ప్రచారం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఒక్క పథకం కూడా అమలు చేయలేదన్నారు. ఆ హామీలను అమలు చేయాలని కూటమి పాలనను నిలదీస్తూ.. చంద్రబాబు మోసాలను ఎండ గడుతూ వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం వెన్నుపోటు దినోత్సవంగా జరుపుతున్నారన్నారు. ప్రజల పక్షాన ర్యాలీగా వెళ్లి ఆర్‌డిఒకు వినతి పత్రం ఇస్తామన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పొన్న పురెడ్డి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొని కూట మి ప్రభుత్వం కళ్లు తెరిపించాలన్నారు. ప్రజలకు న్యాయం చేసేలా పోరాటం చేద్దామని పిఆర్ పిలుపునిచ్చారు. సమావేశంలో వైసిపి బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జెల లక్షుమయ్య, కౌన్సిలర్ పోచిరెడ్డి, మాజీ కౌన్సిలర్ బడిగించాల జనార్ధన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి

రేషన్ షాపు వద్ద బారులుదీరిన కార్డుదారులు

సర్వర్ పనిచేయక ఇబ్బందులు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె మండలంలో ఆయా రేషన్ షాపుల్లో సర్వర్ పని చేయకపోవడంతో రేషన్‌కార్డు లబ్ధిదారులు షాపుల వద్ద బారులుదీరారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఏ రేషన్‌షాపు వద్ద చూసినా లబ్ధిదారులు ఎండను కూడా లెక్కచేయకుండా నిలబడ్డారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎండియు వాహనాల ద్వారా రేషన్ బియ్యాన్ని ఇంటింటికి అందిస్తూ ఉండేది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాహనాల ద్వారా ఎండియూ ఆపరేటర్ల నుంచి పంపిణీ చేస్తున్న వాటిని రద్దుచేసి రేషన్ షాపుల వద్దనే కార్డు లబ్ధిదారులు రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. కార్డు లబ్ధిదారులు రేషన్‌షాపుల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితి. పేద, మధ్య తరగతి ప్రజలు తమ కూలిని కూడా వదులుకొని ఇంటి దగ్గర ఉండి రేషన్ షాపుల వద్ద ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. రేషన్ షాపుల వద్ద సర్వర్ బిజీగా ఉండడంతో రేషన్ బియ్యం పంపిణీ కొద్దిగా ఆలస్యం అవుతున్నది. మరో రోజు సర్వర్ పని చేయకపోవడంతో షాపుల వద్ద నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. సర్వర్ సరిగా పనిచేయక పోవడంతో రేషన్ షాపుల వద్ద కార్డుదారులు వెళ్లి రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లాలంటే సమయం వెచ్చించాల్సిన పరిస్థితి వచ్చిందని పలువురు పేర్కొంటున్నారు.

కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లతో మాట్లాడుతున్న ఎపిఎం ఆంజనేయులు

యోగా డేను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - వేముల

ఈనెల 21న యోగా డేను విజయవంతం చేయాలని వెలుగు ఎపిఎం ఆంజనేయులు కోరారు. స్థానిక స్త్రీశక్తి భవన్‌లో సోమవారం కమ్యూనిటీ కో- ఆర్డినేటర్ల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా మహిళా సంఘ సభ్యులను రిజిస్ట్రేషన్ చేసి భాగస్వాములు చేయడం ద్వారా యోగా డేను విజయవంతం చేయాలని తెలిపారు. ఈనెల 27న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన వనం-మనం కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళ రెండు మొక్కలు ఇంటి ఆవరణలో నాటే కార్యక్రమాన్ని డ్వాక్రా మహిళలు విజయవంతం చేయాలని సూచించారు. ఆ మేరకు తగిన ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో చేసుకోవాలని సూచించారు. బయోమెట్రిక్ ద్వారా రుణాలు కావాలని అడిగిన ప్రతి మహిళకు వెంటనే రుణాలు మంజూరు చేయుటకు చర్యలు చేపట్టాలని కోరారు. డ్వాక్రా సంఘాల్లో చదువురాని మహిళలను గుర్తించి వారిని ఉల్లాష్ కార్యక్రమంలో ద్వారా డిజిటల్, ఫంక్షనల్ విద్యను అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు జ్యోతి, జైపాల్, గంగరాజు, నాగేశ్వరి, హరికృష్ణ, మండల సమాఖ్య అకౌంటెంట్ చిన్నరెడ్డి పాల్గొన్నారు.

దాతల సహకారంతో అన్నదానం

ప్రజాశక్తి - చాపాడు

అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థానం ఆవరణలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్ కోరారు. సోమవారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి అన్నదాన సత్రంలో అల్లాడుపల్లెకు చెందిన రాసుపల్లె వీర వెంకటరెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాడుపల్లె దేవళాలు అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రానికిచ్చింది గోరంత

ప్రజాశక్తి - వేంపల్లె

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వాల్సింది కొండంత అయితే ఇచ్చింది మాత్రం గోరంతని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి 11ఏళ్లయిందన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్‌కు 3 వరాలు ఇచ్చిందని తెలిపారు. ప్రత్యేక హోదాతోపాటు ప్రత్యేకప్యాకేజీని విభజన చట్టంలోని వివిధ సెక్షన్ల, షెడ్యూలు కింద కేంద్రం రాష్ట్రానికి ఆర్థికసాయం అన్నారు. మూడు వరాలు అమలై ఉంటే సీమాంధ్ర స్వర్ణాంధ్ర అయి ఉండేదని చెప్పారు. దురదృష్టవశాత్తూ రాష్ట్ర విభజన అనంతరం కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలైన తెలుగు దేశం, వైసిపి అధికారంలోకి రావడంతో అవి అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE HON'BLE V ADDL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT :: L.B. NAGAR
I.A No. 139 of 2025 IN O.S No. 746 of 2018

Between:
Smt. K. Manasa Bai & others
Rep by their GPA holder
...Petitioners/Plaintiffs
AND
Sri Rajesh Singh & others.
...Respondents/Defendants

To,
Sri. Karnatakam Venkateswara Prasad, S/o. Sri. Karnatakam Satya Naraya Chetty, Aged about 61 years, Occ: Govt. Lecturer, R/o. H.No.39/404/2, Vivekananda Nagar, Chinna Chowk, Cuddapah, A.P.-516002.
(R-30)

Take notice that above named Petitioner/Plaintiff filed the above I.A. No. 139 of 2025 under order I Rule 10 to implead the above respondent as defendant in the main suit. The above said I. A is stand posted to 23.06.2025 for your counter if any. Therefore, you are directed to appear in person or through advocates on **23.06.2025.** Otherwise, the matter will be decided in your absence by setting you ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT //
M/s. M.MEHBOOB ALI,
Advocate
Counsel for the Petitioner/Plaintiff.
Add : # 8-4-549/217, Plot No.206/43, Netaji Nagar, Erragadda, Hyderabad-500018
Mobile No.+91 9700433363

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL- CUM- II ADDITIONAL DISTRICT JUDGE, KADAPA AT PRODDATUR
M.V.O.P. No. 70/2023

1. Shek Pathima, W/o Late Mahammad Rafi, aged about 56 years, Muslim, House wife (Aadhaar No.3451 0143 1486).
2. Shek Rasool Ghouse, S/o Late Mahammad Rafi @ Mohammed Rafi, aged about 25 years, Muslim, (Aadhaar No.8959 7390 0994)
3. Changa Lakshmi Devi, D/o Late Mahammad Rafi, now W/o Changa Subba Reddy, aged about 35 years, Hindu, House wife (Aadhaar No.3802 4025 7134)
4. Jangalapalli Shaik Shabana, D/o Late Mahammad Rafi, Muslim, House wife, now W/o Jangalapalli Shaik Azad, aged about 29 years, (Aadhaar No.6667 4247 8725)
5. Shaik Shakshun, D/o Late Mahammad Rafi, now W/o Shaik Sadak Valli, aged about 26 years, Muslim, House wife (Aadhaar No.6801 0434 7147). All are resident of D.No.1663, Amrutha Nagar, Proddatur Mandal, Kadapa District.
...Claimants

Vs

1. Mallala Khaja Bee, W/o M. Dada Peer, aged not known, but major, Muslim, Owner of the Auto bearing No.AP-04-TX-1919, resident of D.No.3/81-C, Colony, Pedda Cheppali Village, Kamalapuram Mandal, Kadapa District.
...Respondent No.1

The claimants filed the petition in the above matter against you, if you have got any objection you may appear before this Hon'ble Tribunal at 10.30 A.M, on or before 18-06-2025, either in person or through an Advocate and file your objection, if you failed to do so, the matter will be decided exparte.

//By Order of the Court//
E.V. SUDHAKAR REDDY
S. NOORULLAH
Advocates, Proddatur.

భూమిపూజ చేస్తున్న భూపేష్‌రెడ్డి

అగ్నిమాపక కేంద్రం నిర్మాణానికి శ్రీకారం

ప్రజాశక్తి - ముద్దనూరు

ఐదేళ్ల కిందట మంజూరైన అగ్నిమాపక కేంద్రం నిర్మాణానికి ఎట్టకేలకు కూటమి ప్రభుత్వంలో మోక్షం లభించింది. తాడిపత్రి రహదారిలోని చెన్నారెడ్డిపల్లె సమీపం వద్ద రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్ 56-3లో 0.78 ఎకరా స్థలం కేటాయించారు. అగ్నిమాపక కేంద్ర నిర్మాణానికి సోమవారం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి భూమి పూజ చేశారు. రూ.కోటి 20లక్షల నిధులతో అగ్నిమాపక కేంద్రం భవనం, ప్రహరీ నిర్మించనున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రంగారెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, బాబుల్‌రెడ్డి, ఆది, కార్యకర్తలు, జమ్మలమడుగు అగ్నిమాపక శాఖ ఇన్‌ఛార్జి అధికారి ఆర్.శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

'పది' తప్పిదాలపై రాద్ధాంతం తగదు

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రభుత్వం పది విద్యార్థులకు నష్టం జరగకుండా, పున:మూల్యాంకరం చేయిస్తుందని విద్యార్థులకు ఏ ఒక్కరికి అన్యాయం జరగనీయదని సోమవారం మండల టిడిపి సీనియర్ సందుల నాగశివారెడ్డి పేర్కొన్నారు. పది మూల్యంకన విషయంలో తప్పిద్దాలు జరిగి ఉండవచ్చునని, గత ప్రభుత్వంలో కూడా ఇలాంటి సంఘటనలే చోటు చేసుకున్నయన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ విషయమై ప్రకటన కూడా చేశారన్నారు. విద్యార్థుల భవిష్యత్ ముఖ్యమన్నది ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ఉద్యాన పంటలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని అధికారులు సూచించారు. మైదుకూరు మండలంలోని ఆదిరెడ్డిపల్లి, తిప్పిరెడ్డిపల్లె, జంగం పల్లి, విశ్వనాథపురం గ్రామాల్లో వికసిత కృషి సంకల్ప అభయాన్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమైన ఉద్యాన పంటల సాగుపై అవగాహన కల్పించారు. వ్యవసాయ పరిశోధన సంస్థ ఊటుకూరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.సునీల్ మాట్లాడుతూ పసుపు, టమోట, ఉల్లి పంటల సాగుపై మక్కువ చూపాలన్నారు. విత్తనశుద్ధి, వేసవిలో లోతైన దుక్కులు, లింగాకర్షణ బుట్టల ఉప యోగం, జిగురు అట్టల వినియోగం, సమగ సస్యరక్షణ చర్యలు, రసాయనిక ఎరువుల వినియోగం తదితర విషయాల పట్ల రైతులకు అవగాహన కల్పిం చారు. చిరుధాన్యాల ఆవశ్యకత, యాజమాన్య పద్ధతుల గురించి జాతీయ చిరు ధాన్యాల సంస్థ శాస్త్రవేత్తలు బి. సుబ్బరాయుడు, ఎవి ఉమాకాంత్ వివరించారు. కార్యక్రమంలో కెవికె ప్రధాన శాస్త్రవేత్త బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలను తప్పక పాటించాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమ, నిబంధనలను తప్పక పాటించాలని సిఐ మోహన్ అన్నారు. స్థానిక బంగ్లా కూడలి వద్ద సోమవారం వాహనాల తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు సక్రమంగా లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడంతోపాటు డ్రైవింగ్ లైసెన్సు, ఆర్‌సి, ఇన్సూరెన్స్ తప్పక కలిగి ఉండాలన్నారు.

వాహనాల తనిఖీలో సిఐ మోహన్

IN THE COURT OF THE IInd Addl. DISTRICT JUDGE KADAPA AT PRODDATUR
I.A.No. 1090/2024 in I.A.No. 1494/2015
O.S.No. 49/2015

1. షేక్ మహమ్మద్ అమీర్ అహ్మద్, S/o అబ్దుల్ గఫూర్ సాహెబ్, వయస్సు 54 సం॥లు, పీఠాధిపతి ఆస్తాన రఫీకె దావర్, డోర్‌నెం.4/385-4, నంద్యాలంపేట, జి.వి.సత్రం, మైదుకూరు మండలం, కడప జిల్లా.
2. సయ్యద్ ఖాజా మైనుద్దిన్, S/o ఎస్. మహబూబ్‌మియా, వయస్సు 56 సం॥లు,
3. సయ్యద్ మహమ్మద్ తాహీర్ అలియాస్ సయ్యద్ మహమ్మద్ ఖిజర్, S/o ఎస్.కె.మైనుద్దిన్, వయస్సు 28 సం॥లు, 2,3 రెసిడెన్స్ ఆఫ్ డోర్‌నెం.1/111, నంద్యాలంపేట, మైదుకూరు మండలం, కడప జిల్లా.
...పిటిషనర్స్/థర్డ్ పార్టీ

Vs

1. సయ్యద్ మోహమ్మద్ ఇస్రార్ హుస్సేన్, S/o లేట్ హసన్ బాష, వయస్సు 31 సం॥లు,
2. సయ్యద్ మెహజబీన్, D/o లేట్ హసన్ బాష, వయస్సు 29 సం॥లు,
3. సయ్యద్ నాజియా, D/o లేట్ హసన్ బాష, వయస్సు 27 సం॥లు,
వీరందరూ డోర్‌నెం.50/90-1, రవీంద్రనగర్, కడప సిటీ.
...రెస్పాండెంట్స్

పై నెంబరు పిటిషన్‌ను పిటిషనర్లు, రెస్పాండెంట్ పై అయిన మీ పైన క్లెయిమ్ పిటిషన్ రాజశ్రీ పై కోర్టు నందున దాఖలు చేసినారు. అట్టి దావా యందు మీరు రాజశ్రీ కోర్టు వారి నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా 18.6.2025 తేదీన పై కోర్టు యందు వాయిదా వున్నది. కావున పై కోర్టు నందు ఉదయం 10.30 గం॥లకు రెస్పాండెంట్స్ అయిన మీరు అందరు హాజరై పైన తెలిపిన కోర్టు నందు మీకు క్లైమ్ పిటిషన్‌లో ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల మీరు కానీ,మీ వకీలు ద్వారా కాని తెలుపుకొనవచ్చును. లేనంతట మీకు పరోక్షంగా తీర్మానించబడును.

వాయిదా తేది: 18.6.2025

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
SYED KALEEMULLA
C.SHAKEEL AHAMMED
S. ABDULLA
Advocates, Proddatur.